


# కరపత్రం

SINCE 2014

సోమవారం మే 05 2025 సంపుటి :0 సంచిక :202 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4

## ప్రధాని మోదీతో ఎయిర్ చీఫ్ మార్షల్ భేటీ

**ప్రధాని నరేంద్ర మోదీతో ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ భేటీ అయ్యారు.**



దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ తో ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ భేటీ అయ్యారు. దిల్లీలోని ప్రధాని నివాసంలో ఈ సమావేశం జరిగింది. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. అంతకు ముందు రోజే నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠీ కూడా ప్రధానిని ఆయన నివాసంలో కలుసుకున్నారు.

పహల్గాం ఉగ్రదాడి తర్వాత భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ భేటీ జరిగింది. ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు ఈ భేటీలో పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. లక్ష్యాలు, దాడి సమయం అవి నిర్ణయిస్తాయని నాడు సీసీఎస్ వెల్లడించింది. ఇక శుక్రవారం సన్నద్ధతలో భాగంగా యూపీలోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండిగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది.

2019లో పుల్వామా దాడికి ప్రతీకారంగా భారత్ వాయుసేన పాక్‌లోకి ప్రవేశించి దాడి చేసింది. నాటితో పోల్చుకొంటే రఫెల్ యుద్ధ విమానాలు, ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలతో ఐఏఎఫ్ శక్తి గణనీయంగా పెరిగింది.



## బీసీ వ్యక్తిని తీసేసి..

### మీరెందుకు పార్టీ అధ్యక్షుడయ్యారు : పొన్నం



కులగణనపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు మంత్రి పొన్నం ప్రభాకర్. తెలంగాణలో తాము చేసింది జనాభా లెక్కలు చేయలేదని .. కులగణన చేశామని అన్నారు. కిషన్ రెడ్డికి ఈ విషయం తెలీక విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. జనాభా లెక్కలు చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి .. కులాల లెక్కలు తేల్చే అధికారం రాష్ట్రానికి ఉందన్నారు.దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ కుల గణన సర్వే చేసింది.. రాహుల్ డిమాండ్ మేరకే కేంద్రం కులగణన చేస్తామని చెప్పడం కాంగ్రెస్ విజయమని అన్నారు. బీసీ వ్యక్తిని తీసేసి కిషన్ రెడ్డి బీజేపీ అధ్యక్షుడెందుకు అయ్యారో ముందు సమాధానం చెప్పాలన్నారు పొన్నం.



సామాజిక పరంగా రాబోయే కాలంలో తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వంలో అందరికీ న్యాయం చేయడానికి సమగ్ర ప్రణాళికతో ముందుకు పోతున్నారు పొన్నం. జస్టిస్ సుదర్శన్ రెడ్డి,కంచె ఐలయ్యలతో కలిసి కమిటీ వేశామని చెప్పారు.

2 లో

## 60 చదరపు గజాల్లో కడితేనే ఇందిరమ్మ ఇండ్లకు బిల్లు: ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

ఒకే కుటుంబంలో ఇద్దరికి ఇల్లు మంజూరు చేయరు.
గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని రూ. 8 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చింది.



2 లో

## మిస్ వరల్డ్ పోటీలు..

### హైదరాబాద్ చేరుకున్న బ్రెజిల్ బ్యూటీ జెస్సికా



హైదరాబాద్ లో ప్రపంచ సుందరీమణుల సందడి మొదలైంది. మే10న హైదరాబాద్ లో మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈక్రమంలో ప్రపంచ అందగత్తెలు ఒక్కొక్కరుగా హైదరాబాద్ కు చేరుకుంటున్నారు. ఈ కంటెస్ట్ లో పాల్గొనేందుకు బ్రెజిల్ సుందరి జెస్సికా స్కాండుజ్ పెద్రోసో ఆదివారం (మే4) శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం తరపున అధికారుల బృందం సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు.

మిస్ వరల్డ్ 2025 పోటీలకు హైదరాబాద్ రెడీ అయ్యింది. మే 10నుంచి మే 31 వరకు ఈ పోటీలు జరగనున్నాయి. మూడు వారాలపాటు 120 దేశాలకు చెందిన అందగత్తెలు హైదరాబాద్ లో సందడి చేయనున్నారు. ఈ పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. తొలిసారి హైదరాబాద్ లో మిస్ వరల్డ్ పోటీలు జరుగుతున్నాయి.

గచ్చిబౌలీ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. మే 31న ఫైనల్స్ ఉంటాయి. ఈ పోటీల్లో పాల్గొనే బ్యూటీలు మే 8లోపు హైదరాబాద్ చేరుకోనున్నారు. తొలిసారి హైదరాబాద్ లో జరగనున్న ఈ అందాల పోటీల్లో పాల్గొనేందుకు ప్రపంచ నలుమూలల నుంచి వివిధ దేశాల సుందరీమణులు, వారి ప్రతినిధులు పాల్గొంటారు.




## మావోయిస్టులతో మాటల్లేవ్.. మాట్లాడుకోడాల్లేవ్.. బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

»మావోయిస్టులతో చర్చలు జరిపే ప్రసక్తే లేదు.
»తుపాకీతో అమాయకులను చంపేవారితో చర్చలు ఉండవు.
»మావోయిస్టులపై నిషేధం విధించింది కాంగ్రెస్సే.
»మావోయిస్టులు పలు పార్టీల నేతలను, గిరిజనులను చంపారు.

2 లో



## దక్షిణ తెలంగాణకు గత ప్రభుత్వం అన్యాయం చేసింది: మంత్రి ఉత్తమ్



2 లో

»ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును నిర్ణీత సమయంలో పూర్తి చేస్తారు.
»ఆగిపోయిన కందమల్ల ప్రాజెక్టును తిరిగి ప్రారంభిస్తారు.
»గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపైనే దృష్టి పెట్టింది.
»దక్షిణ తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారు.

## యుద్ధం మొదలైతే.. పాక్ శతఘ్ని గుండ్లు నాలుగు రోజుల్లో ఖాళీ..!

పాకిస్థాన్ వద్ద ఆత్మరక్షణ సామర్థ్యానికి అవసరమైన శతఘ్ని గుండ్లు అత్యంత తక్కువగా ఉన్నాయి. ఈ విషయాన్ని ఓ ఆంగ్ల వార్తా పత్రిక కథనంలో పేర్కొంది.



2 లో

## ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో కాంగ్రెస్ నిర్లక్ష్యం: హరీశ్‌రావు

»విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు.



2 లో

కరపత్రం
తెలుగు దిన పత్రిక
సోమవారం మే 05 2025

# సంపాదకీయం

## ఆంధ్ర ప్రగతికి అమరావతి

అమరావతి పనులు పునఃప్రారంభమయ్యాయి. మూడేళ్లలో పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రాజధాని పనులు వేగంగా, గడువులోపు పూర్తవడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. ఇదొక శుభపరిణామం.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతి కొందరిదే అన్న భావనను ఒక వర్గం ప్రజల్లో బలంగా వ్యాపింపజేయడంలో జగన్ రెడ్డి సక్సెస్ అయ్యారు. ఇప్పుడు ఆయన మళ్లీ ప్రతిపక్షంలో ఉన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అమరావతి నిర్మాణం పూర్తయ్యే వరకు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలి.భారతదేశంలో బెంగళూరు, హైదరాబాద్ మాత్రమే ఐటీకి కేరాఫ్‌గా అభివృద్ధి చెందాయంటే ఎస్.ఎం.కృష్ణ, చంద్రబాబు పోటీపడటం వల్లనే. అప్పట్లో కర్ణాటక, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులుగా ఉన్న వీరిరువురూ ఐటీని అభివృద్ధి చేయడంలో పోటీ పడ్డారు.రాజధాని నిర్మాణం కోసం యాభై వేల ఎకరాలు అవసరమా? అని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొంతమంది అపర మేధావులు ఇప్పటికీ కూనిరాగాలు తీస్తున్నారు. ఇలాంటి వాళ్లు హైదరాబాద్ అభివృద్ధి ఎలా జరిగిందో తెలుసుకోవాలి.

అమరావతి నిర్మాణానికి ఖర్చు చేయబోయే డబ్బుకు రాష్ట్ర బడ్జెట్‌తో సంబంధం లేదు. రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇచ్చిన భూముల్లో ప్రభుత్వానికి తన వాటాగా వచ్చే భూమిని అభివృద్ధి చేసి విక్రయించడం ద్వారా రాజధాని నిర్మాణానికి నిధులు సమకూర్చుకుంటున్నారు. అందుకే ఇది సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అయింది.హైదరాబాద్ ఈ స్థితికి రావడానికి మూడు దశాబ్దాలకు పైగా సమయం పట్టింది. అమరావతిలో కూడా అభివృద్ధి జరిగితే భూములు ఇచ్చిన రైతులు మైనారిటీలు అవుతారు. ఇతర ప్రాంతాలకు చెందిన వారి సంఖ్యే అధికంగా ఉంటుంది. ఇప్పుడు జగన్ అండ్ కో ఏడుస్తున్నట్టుగా 'ఆ వర్గం' వారు ఎక్కడుంటారో కూడా తెలియదు.అమరావతిలో చేపట్టిన పనుల వల్ల జీఎస్టీ రూపంలో ప్రభుత్వానికి దాదాపు పదివేల కోట్ల రూపాయలు సమకూరుతాయి. ఈ డబ్బుతో సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించవచ్చు. చంద్రబాబు చెప్పే మోడల్ ఇదే.ప్రధానమంత్రి శుక్రవారం నాడు ప్రారంభించిన పనులతోనే రాజధాని నిర్మాణం సంపూర్ణం కాదు. ప్రభుత్వ నిర్మాణాలతో పాటు ప్రైవేటు రంగంలో కూడా నిర్మాణాలు జరిగినప్పుడే రాజధానికి ఒక రూపు వస్తుంది. "అమరావతి పేరిట ఒక వర్గం ప్రజలకు మేలు చేసేందుకు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేయడం అవసరమా? రాష్ట్ర ప్రజలందరికీ చెందిన సొమ్మును ఒకే చోట ఖర్చు చేయడం ఏమిటి?" అని ప్రజలలో విష ప్రచారం చేస్తున్న వారికి వాస్తవం తెలియక కాదు. అమరావతి నిర్మాణానికి ఖర్చు చేయబోయే డబ్బుకు రాష్ట్ర బడ్జెట్‌తో సంబంధం లేదు. రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇచ్చిన భూముల్లో ప్రభుత్వానికి తన వాటాగా వచ్చే భూమిని అభివృద్ధి చేసి విక్రయించడం ద్వారా రాజధాని నిర్మాణానికి నిధులు సమకూర్చుకుంటున్నారు. అందుకే ఇది సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అయింది.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి గ్రహణాలన్నీ ఇప్పుడు తొలగిపోయాయి. నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం మూడేళ్లలో రాజధాని నిర్మాణానికి నేను కూడా భుజం కలుపుతానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. అమరావతి కేవలం రాజధాని కాదు%-% ఒక శక్తి అని, రాజధాని పూర్తయితే రాష్ట్ర జీడీపీ ఎక్కడికి వెళుతుందో ఊహించగలనని కూడా ప్రధాని చెప్పారు. ఇదే అమరావతికి, ఇదే ప్రధానమంత్రి సుమారు పదేళ్ల కిందట శంకుస్థాపన చేశారు. కాలూ చేయీ కూడదీసుకొని పనులు ప్రారంభించి, ఒకస్థాయికి చేర్చేసరికి రాష్ట్రంలో ప్రభుత్వం మారి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చారు. మూడు రాజధానుల పల్లవి అందుకున్నారు. అప్పటి నుంచి అమరావతికి గ్రహణం పట్టింది. ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. అప్పటికే ఖర్చు చేసిన పది వేల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయింది. అమరావతిని భ్రమరావతిగా, కమ్మరావతిగా అభివర్ణించారు. వైసీపీకి చెందిన కాలనాగులు రాజధానిపై విషం చిమ్మాయి. ఫలితంగా ఆంధ్రుల కలల రాజధాని శ్మశానంగా మారింది. రేపటి కోసం చంద్రబాబు కలలుగన్న అమరావతి ఉసురు తీయాలనుకున్నారు. అమరావతి తమది కాదన్న భావనను ఒక వర్గం ప్రజలలో నూరి పోశారు. ఇది గతం! అమరావతి చంద్రబాబుది కాదు. లోకేశ్‌ది కాదు. ఆ సామాజిక వర్గానిదీ కాదు. రేపటికోసం నిర్మితం కాబోతున్న నగరమది. రేపటి తరం ఆ ఫలితాలను అందుకుంటుంది.శుభపరిణామాలు...ఇప్పుడు చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అమరావతి పనులు పునఃప్రారంభమయ్యాయి. మూడేళ్లలో పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రాజధాని పనులు వేగంగా, గడువులోపు పూర్తవడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. ఇదొక శు భపరిణామం. ఎందుకంటే, అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో ఏర్పడిన ప్రభుత్వాలు 2029 వరకు అధికారంలో ఉంటాయి. నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం పనులు జరిగితే ఆలోపే రాజధాని నిర్మాణం పూర్తవుతుంది. ఆ తర్వాత ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ రాజధానిని కదిలించలేరు. అయితే, ఇల్లు అలకగానే పండుగ కాదన్నట్టుగా శుక్రవారం నాటి ప్రధాని హామీతో అంతా సవ్యంగా జరుగుతుందని భావించలేం. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమరావతిపై అంతులేని ద్వేషాన్ని పెంచుకున్నారు. రాజధానికోసం భూములు ఇచ్చిన రైతుల ముఖాలు చూడ్డానికి కూడా అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఇష్టపడలేదు. గత ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయిందిగానీ, వైసీపీకి అనుబంధంగా మారిన పోలీసులు, అధికారులు, జర్నలిస్టులుగా చలామణి అవుతున్న వాళ్లు, మేధావుల ముసుగులో తిరగాడుతున్న వాళ్లు, పిల్ల సైకోలు ఇప్పటికీ చురుగ్గానే పనిచేస్తున్నారు. ఈ శక్తులు మారీచులుగా మారి అమరావతి నిర్మాణానికి అడుగడుగునా ఆటంకాలు సృష్టించవచ్చు. రాజధాని ప్రాంతంలో అరటి తోటలు తగులబెట్టడం%-% కులం చిచ్చు పేరిట రాష్ట్రంలో రైళ్లను ధ్వంసం చేయడం వంటి సంఘటనలను మళ్లీ చూడాల్సి రావచ్చు. హైసెక్యూరిటీ ఉండే విమానాశ్రయాలలో కోడికత్తులను చూశాం. నట్టింట్లో గొడ్డలి వేటునూ చూశాం. ఇలాంటివి మళ్లీ జరగవన్న గ్యారంటీ ఏమిటి? కులాలపరంగా ఆంధ్రప్రదేశ్ అతి సున్నితమైన రాష్ట్రం. కులం కోసం కత్తులు దూసుకుంటారు. తెలంగాణలో మాదిరి ఈ రాష్ట్రం నాది%-% మాకు రాజధాని లేకపోతే ఎలా? అన్న భావన తక్కువ. ఈ కారణంగానే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతి కొందరిదే అన్న భావనను ఒక వర్గం ప్రజల్లో బలంగా వ్యాపింపజేయడంలో జగన్‌రెడ్డి సక్సెస్ అయ్యారు. ఇప్పుడు ఆయన మళ్లీ ప్రతిపక్షంలో ఉన్నారు. శాసనసభలో సంఖ్యాపరంగా జగన్ బలహీనంగా ఉన్నప్పటికీ కుల, మత అభిమానంతోపాటు రాజశేఖరరెడ్డి కుమారుడన్న అభిమానం కలగలిపి మొత్తం మీద 40 శాతం ప్రజలు ఇప్పటికీ తనకు అండగా ఉన్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు ప్రభుత్వం అమరావతి నిర్మాణం పూర్తయ్యే వరకు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలి. ఎంత మంచి పంట వేసినా దానికి చీడపీడలు పట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కలుపు మొక్కలను ఏరిపారేయాలి. అప్పుడే పంట చేతికి వస్తుంది. ప్రధాని ఊహించినట్టుగా రాష్ట్ర జీడీపీ అమాంతం పెరగాలంటే అమరావతి నిర్మాణం ఆటంకాలు లేకుండా సకాలంలో పూర్తి కావాలి. ఈ క్రమంలో రాహు కేతువులను అణచివేయాలి. మన చుట్టూ ఉన్న ఆర్థిక ఉగ్రవాదులు, సైకోలను కట్టడి చేయాలి. జగన్‌రెడ్డి సంప్రదాయ రాజకీయాలను నమ్మకోరు. ఈ కారణంగా ఎవరూ ఊహించని మార్గాల నుంచి రాజధాని నిర్మాణానికి ఆటంకాలు ఎదురుకావొచ్చు.

## యుద్ధం మొదలైతే.. పాక్ శతఘ్ని గుండ్లు నాలుగు రోజుల్లో ఖాళీ..!

మొదటిపేజీ తరువాయి

భారత్‌తో యుద్ధం మొదలైతే పాకిస్థాన్ వద్ద శతఘ్ని గుండ్లు కేవలం నాలుగు రోజుల్లో ఖాళీ అయిపోతాయని ఓ ఆంగ్ల వార్త సంస్థ కథనంలో పేర్కొంది. ఆ దేశం వద్ద ప్రస్తుతం అతి తక్కువ స్థాయిలో వీటి నిల్వలు ఉన్నట్లు పేర్కొంది. మరోవైపు సైనిక ఘర్షణల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఈ గుండ్లకు డిమాండ్ పెరగడంతో.. పాక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు వీటిని ఉత్పత్తి చేయడానికి నానా అవస్థలు పడుతున్నాయి. ఇటీవల కాలంలో పాక్ యుద్ధ రిజర్వులు చాలా వరకు ఉక్రెయిన్‌కు విక్రయించడంతో.. దాయాది వద్ద నిల్వలు పడిపోయాయి. ప్రస్తుతం ఉన్నవి కేవలం 96 గంటలకు సరిపోతాయని ఓ నివేదిక వెల్లడించినట్లు తెలుస్తోంది.

ప్రస్తుతం భారత్‌పై పాక్ అనుసరిస్తున్న మోహరింపుల వ్యూహం విజయవంతం కావాలంటే శతఘ్నుల పాత్ర చాలా కీలకం. ముఖ్యంగా ఎం109 హొవిట్జర్లకు 155 ఎంఎం గుండ్లు, బీఎం 21 సిస్టమ్స్‌కు 122 ఎంఎం రాకెట్లు ఆ దేశ సైన్యం రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేస్తాయి. వీటిల్లో 155 ఎంఎం గుండ్లను ఉక్రెయిన్‌కు ఎగుమతి చేసింది. భారత్ ఎదురుదాడి వ్యూహాన్ని అమలు చేస్తే మాత్రం పాక్ చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా శతఘ్నులు, సెల్ఫ్‌ప్రొపెల్డ్ గన్స్, ఎంజీఎస్ వ్యవస్థల పనితీరు గణనీయంగా పడిపోనుంది.

మరోవైపు పాక్ సైనిక నాయకత్వం తీవ్ర ఆందోళన చెందుతోంది. మే2న జరిగిన ఆ దేశ కోర్ కమాండర్ల సమావేశంలో కూడా ఈ అంశం ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇక గతంలో పాక్ మాజీ ఆర్మీచీఫ్ ఖమర్ జావెద్ భజ్వా కూడా ఆర్థిక బలహీనత ప్రభావం సైనిక దళాల మందుగుండుపై పడుతున్నట్లు పేర్కొన్నారు. పాక్ తన మందుగుండు నిల్వల కేంద్రాన్ని అత్యవసర స్థితిలో వేగంగా వాడుకునేందుకు భారత్ సరిహద్దుల్లోనే ఏర్పాటు చేసింది.

భారత్‌లో 12 ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల్లో జోరుగా ఉత్పత్తి..

మరోవైపు భారత్‌కు చెందిన మ్యూనిషన్స్ ఇండియా లిమిటెడ్ తన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల్లో ఉత్పత్తిని భారీగా పెంచుతోంది. ఇప్పటికే ఉద్యోగులకు ఇచ్చిన సెలవులను అర్ధంతరంగా రద్దు చేసినట్లు ఓ ఆంగ్లపత్రిక కథనంలో పేర్కొంది. ఉద్యోగులు వెంటనే విధుల్లో చేరాలని కోరినట్లు తెలుస్తోంది. వచ్చే రెండు నెలల వరకు రెండ్రోజుల ముందు సమాచారం లేకుండా ఎటువంటి సెలవులు ఉండవని పేర్కొంది. కాకపోతే దీనిపై అధికారికంగా ఎటువంటి సమాచారం బయటకు వెలువడలేదు.

## బోధకులు వద్దు.. భాగస్వాములు కావాలి: జైశంకర్




భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ యూరప్ దేశాధినేతలతో సమావేశమయ్యారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. భారత్‌తో యూరప్ సన్నిహిత సంబంధాలు నెలకొల్పాలంటే స్నేహస్వభావం, పరస్పర ఆసక్తి కలిగి ఉండాలని అన్నారు. ప్రపంచం ఎలా పని చేస్తుందో గమనించాలని సూచించారు. న్యూదిల్లీ ప్రపంచ దేశాల వైపు చూసినప్పుడు బోధకుల కోసం కాకుండా..భాగస్వాముల కోసం ఎదురు చూస్తోందని వ్యాఖ్యానించారు. బోధకులు బయటి వారికి చెప్పే విషయాలను తమ సొంతం దేశంలో పాటించరని జైశంకర్ అన్నారు. యూరప్‌లోని చాలా ప్రాంతాలు ఇప్పుడు అటువంటి సమస్యనే ఎదుర్కొంటున్నాయని తెలిపారు.

భారత్‌కు యూరప్‌తో దాదాపు 40ఏళ్ల స్నేహబంధం ఉందని..కొన్నేళ్లక్రితం దానితో పలు ఒప్పందాలు చేసుకున్నామని జైశంకర్ పేర్కొన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధ నివారణకు మాస్కో ప్రమేయం లేకుండా పశ్చిమ దేశాలు చేసిన పలు ప్రయత్నాలను విదేశాంగ మంత్రి విమర్శించారు. భారత్ ఎల్లప్పుడూ వాస్తవికతను సమర్థిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## 60 చదరపు గజాల్లో కడితేనే ఇందిరమ్మ ఇండ్లకు బిల్లు: ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

మొదటిపేజీ తరువాయి

60 చదరపు గజాల్లో కడితేనే ఇందిరమ్మ ఇండ్లకు బిల్లు: ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

ఇందిరమ్మ ఇండ్లు 60 చదరపు గజాల్లో కడితేనే బిల్లు మంజూరవుతుందన్నారు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. ఇల్లు మంజూరైన నెలలోపే నిర్మాణం ప్రారంభించాలన్నారు. చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ పై రివ్యూ నిర్వహించారు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..ఇందిరమ్మ ఇళ్లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఎంపిక చేయాలని ఆదేశించారు. డబుల్ వెరిఫికేషన్ చేసిన తర్వాతే ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారులను ఎంపిక చేస్తామన్నారు. ఒకే కుటుంబంలో ఇద్దరికీ ఇల్లు మంజూరు చేయబోమన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రం అప్పుల పాలయ్యిందన్నారు వివేక్ వెంకటస్వామి. కేసీఆర్ రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారని ఫైర్ అయ్యారు. చెన్నూర్ మండలంలోని సోమనపల్లి లో రూ. 250 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పారు ఎమ్మెల్యే వివేక్.

## దక్షిణ తెలంగాణకు గత ప్రభుత్వం అన్యాయం చేసింది: మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

మిర్యాలగూడ: ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును అనుకున్న సమయానికి పూర్తి చేస్తామని, ఆగిపోయిన కందమల్ల ప్రాజెక్టును తిరిగి ప్రారంభిస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మిర్యాలగూడలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వం కేవలం కాళేశ్వరంపైనే ఎక్కువ దృష్టి పెట్టిందని, దక్షిణ తెలంగాణకు చేసిన అన్యాయం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ఎస్ఎల్‌బీసీ, దేవాదుల ప్రాజెక్టులను పూర్తి చేయలేదని.. పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమ ప్రాజెక్టులను పట్టించుకోలేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.23వేల కోట్లు కేటాయించినట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు.

## మావోయిస్టులతో మాటల్లేవ్.. మాట్లాడుకోడాల్లేవ్.. బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

కరీంనగర్: మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.

"తుపాకీతో అమాయకులను చంపేవారితో చర్చలు ఉండవు. మావోయిస్టులతో ఇక మాటల్లేవ్.. మాట్లాడుకోడాల్లేవ్. వారిపై నిషేధం విధించింది కాంగ్రెస్సే. మావోయిస్టులు.. పలు పార్టీల నేతలను మందుపాతరలు పెట్టి చంపారు. ఇన్ఫార్మర్ల పేరుతో గిరిజనులను అన్యాయంగా పొట్టన పెట్టుకున్నారు. ఎన్నో గిరిజనుల కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చారు. తుపాకీ వదిలిపెట్టేవరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదు. పాస్‌పోర్టు లేని విదేశీయులను గుర్తించి పంపిస్తున్నాం. రోహింగ్యాలపై తన వైఖరి ఏమిటో కాంగ్రెస్ పార్టీ చెప్పాలి" అని బండి సంజయ్ అన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో కాంగ్రెస్ నిర్లక్ష్యం: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి విద్యార్థుల పాలిట శాపంగా మారిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ కళాశాలలకు దాదాపు రూ.800 కోట్ల మేర ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. డిగ్రీ పరీక్షలు నిర్వహించాలని విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వాన్ని వేడుకునే దుస్థితి రావడం ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు.

సకాలంలో పరీక్షలు నిర్వహించకపోవడంతో పీజీసెట్, లాసెట్, ఇతర పోటీ పరీక్షలు రాయడానికి మూడో సంవత్సరం విద్యార్థులు అర్హత కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా సీఎం, మంత్రులు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## కోహినూర్ వజ్రాన్ని భారత్‌కు తిరిగి ఇచ్చేస్తారా..? బ్రిటన్ మంత్రి ఏమన్నారంటే?



బ్రిటన్ మహారాణి కిరిటంలో పొదివి ఉన్న కోహినూర్ వజ్రం విశిష్ఠత గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. దానిని తిరిగి భారత్‌కు ఇచ్చేస్తారా? అన్న ప్రశ్నకు బ్రిటన్ సాంస్కృతిక, మీడియా, క్రీడల శాఖ మంత్రి లీసా నాండీ బదులిచ్చారు.

దిల్లీ: బ్రిటన్ మహారాణి కిరిటంలో పొదివి ఉన్న కోహినూర్ వజ్రం విశిష్ఠత గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. దానిని తిరిగి భారత్‌కు ఇచ్చేస్తారా? అన్న ప్రశ్నకు బ్రిటన్ సాంస్కృతిక, మీడియా, క్రీడల శాఖ మంత్రి లీసా నాండీ బదులిచ్చారు. భారత్, బ్రిటన్ మధ్య సాంస్కృతిక కళాఖండాల మార్పిడి కోసం ఉన్నత స్థాయిలో సంప్రదింపులు జరుగుతున్నట్లు చెప్పారు. అన్నీ సానుకూలంగా జరిగితే.. అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం రావొచ్చని నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. ఇదే అంశంపై భారత్ సాంస్కృతిక శాఖ మంత్రితోనూ చర్చించినట్లు చెప్పారు. అధికారిక పర్యటనలో భాగంగా ప్రస్తుతం లీసా నాండీ భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా దిల్లీలో ఆమె మీడియాతో మాట్లాడారు.

సృజనాత్మకత, సాంస్కృతిక, క్రీడా రంగాల్లో భారత్‌లో దృఢమైన భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నట్లు లీసా తెలిపారు. " సినిమా, టీవీ, మ్యూజిక్, క్రీడా రంగాల్లో బ్రిటన్ దూసుకుపోతోంది. ఆయా రంగాలకు సంబంధించిన బ్రిటన్ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. భారత్ సహకరిస్తే.. వాటిని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్ల వచ్చన్న గట్టి నమ్మకం మాకుంది. అందుకు భారత్ కూడా మద్దతిస్తుందని ఆశిస్తున్నాం" అని లీసా తెలిపారు. భారత్ పర్యటన కోసం శు క్రవారం దిల్లీ చేరుకున్న ఆమె.. సాంస్కృతిక శాఖకు సంబంధించిన పలు ఒప్పందాల గురించి కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో చర్చలు జరుపుతున్నారు.

మరోవైపు పహల్గాం ఉగ్రదాడిపైనా ఆమె స్పందించారు. ఈ దారుణఘటనలో ప్రాణాలు కోల్పోయిన 26 మందికి నివాళులర్పించారు. ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని, ఉగ్రవాదం నిర్మూలనకు ప్రపంచదేశాలన్నీ కలిసి రావాలని పిలుపునిచ్చారు. కాగా, భారత్‌కు చెందిన 108 క్యారెట్ల విలువైన కోహినూర్ వజ్రాన్ని 1849లో మహారాజ్ దులీప్ సింగ్.. విక్టోరియా మహారాణికి ఇచ్చేశారు. అప్పటి నుంచి ఆ వజ్రం వారి ఆధీనంలోనే ఉంది. రాణి కిరీటంలో అమర్చారు. అయితే, దానిని తిరిగి తీసుకోవాలని భారత ప్రభుత్వం దౌత్యమార్గాల్లో ప్రయత్నించినప్పటికీ.. అది కార్యరూపం దాల్చలేదు.

## మానవత్వం చాటిన ట్రాఫిక్ పోలీసులు



కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

ప్రజల సౌకర్యార్థంలో ట్రాఫిక్ పోలీసులు ఎల్లప్పుడూ ముందంజలో ఉంటారని మరోసారి నిరూపించుకున్నారు. వివరాల్లోకి వెళితే పెద్దపల్లి జిల్లా రామగుండం నుండి గోదావరిఖని ఆర్టిసి బస్టాండ్ కు పెసరి సునీత అనే దంపతులు ఆటోలో ఆదివారం రోజున బయలుదేరి బస్టాండులో దిగిన సమయంలో తమ డబ్బుల బ్యాగును ఆటోలో మర్చిపోయారు. దీనితో దగ్గరలో ఉన్న ట్రాఫిక్ పోలీసులను ఆశ్రయించగా సీఐ రాజేశ్వర్ రావు తమ సిబ్బందితో కలిసి సిసి కెమెరాలలో కనుగొని ఆటోలో ఉన్న రూ.30 వేలను ఇప్పించారు. ఈ మేరకు బాధితులు ట్రాఫిక్ సిఐ రాజేశ్వరరావు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## యువజన కాంగ్రెస్ కార్యాలయాన్ని సందర్శించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కరపత్రం ప్రతినిధి ప్రతినిధి జమ్మికుంట ఏప్రిల్ 4**

జమ్మికుంట పట్టణానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ పట్టణంలోని వివాహ వేడుకకి హాజరయ్యారు. అనంతరం యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆహ్వానం మేరకు వారి యువజన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ వారిని శాలువాతో సత్కరించి స్వాగతించడం జరిగింది. ఈ కార్యక్రమంలోబీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమారస్వామి, యువజన కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శులు వొల్లాల రవి, యేబూషి అజయ్, నాయకులు పచ్చిమట్ల భాను, వెంకటేష్, ఎండీ.జావిద్, సల్మాన్, చిరంజీవి, సత్యనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గార్డియన్ స్కూల్ లో అడ్మిషన్లు ప్రారంభం...!

**కరపత్రం ప్రతినిధి ప్రతినిధి జమ్మికుంట మే 4**

**- పేద మధ్యతరగతి పిల్లలకు 50% ఫీజు రాయితీ తో విద్యాబోధన.**
**- ప్రైవేటు ఇంగ్లీష్ విద్యను పేద విద్యార్థులకు అందించడమే సాహితీ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం.**
**- తల్లిదండ్రులు హంగులు ఆర్భాటాలు చూసి మోసపోకండి.**



జమ్మికుంట : ప్రస్తుత పరిస్థితులలో ప్రవేటు పాఠశాలలు అధిక ఫీజుల దోపిడీ లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి క్రమంలో... జమ్మికుంట కొత్తపల్లిలోని సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గార్డియన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ తో పేద మధ్యతరగతి పిల్లలకి నాణ్యమైన ఇంగ్లీష్ విద్యను అందిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పేదవాడు ప్రైవేట్ పాఠశాలలో చదవాలనేటువంటి కోరికను నెరవేర్చుటకు గార్డియన్ స్కూల్ నీ స్థాపించామని ఇట్టి సదవకాశాన్ని జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు తమ పిల్లలను పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని అడ్మిషన్ల కోసం పాఠశాల కార్యాలయ ఫోన్ నెంబర్ ని (8121266344) సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అంకుష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలికి ఘన సన్మానం

**కరపత్రం ప్రతినిధి ప్రతినిధి జమ్మికుంట మే 4**



జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ, మహిళా విభాగం కు అధ్యక్షురాలిగా నియమితులైన సందర్భంగా తోట స్వప్న ను , కాంగ్రెస్ పార్టీ బ్లాక్ -బి అధ్యక్షులు మోలుగూరి సదయ్య ఆధ్వర్యంలో ఆకుల స్వప్న గృహం మోతుకూలగూడెం లో ఆమెకు పువ్వుల మాల మరియు శాలువా తో ఘనంగా సన్మానం చేయడం జెరిగింది. కాంగ్రెస్ పార్టీ బ్లాక్-బి అధ్యక్షులు మోలుగూరి సదయ్య మాట్లాడుతూ జమ్మికుంట మండలం లో ఊరురు తిరిగి ఎక్కువ మహిళా లను కాంగ్రేస్ పార్టీ లో సభ్యులు చేర్చాలని మరియు రాభోవు స్థానిక సంస్థలలో పార్టీ గెలుపు కోసం పనోచేయని చెబుతూ తొట స్వప్నకు శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి, హుజురాబాద్ నియోజకవర్గం యూత్ మాజీ అధ్యక్షులు సజ్జు, మండల్ యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు బూడిగే శ్రీకాంత్, మాజీ టౌన్ కాంగ్రేస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు ఎగ్గని శ్రీనివాస్, పొనగంటి రవీందర్, చారీ, రాజాకొమురయ్య, పొనగంటి విస్తువర్ధన్, తిరుపతి శ్రీనివాస్,నరిగే సుమన్, దొడ్డె నవీన్, పశ్చిమట్ల, పొనగంటి కుమార్ తదితరులు పోలుగోని ఆకుల స్వప్న కు శుభాకాంక్షలు తెలిపినారు.

# ఆరుగాలం శ్రమ అడవి పాలు











- రైతుల జీవితాలు కడగండ్ల పాలు
- సిద్దిపేట్ జిల్లా రాపోలు మండలం లో పలు గ్రామాల్లో గాలి దుమారం అకాల వర్షం వడగండ్లతో తీవ్ర పంట నష్టం

కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి

నిన్న ఆదివారం అకస్మాత్తుగా చెలరేగిన గాలి దుమారంతో పంటలు నష్టపోయి రైతులు దిక్కులు చూస్తున్నారు.సిద్దిపేట్ జిల్లా రాపోలు మండలంలో పలు గ్రామాలు వర్షానికి, వడగండ్ల వానకు చేతికొచ్చిన పంట చేజారిపోయింది. రైతుల నోటికాడి ముద్ద జారిపోయింది.రామారం గ్రామంతో పాటు చుట్టుపక్కల పలు గ్రామాల్లో వడగండ్ల తాకిడికి పండిన వరి పంట వంగిపోయి రైతుల శ్రమ బూడిద పాలు అయ్యింది. పండిన పంటను ఆరుబయట ఎండబెట్టే రైతులకు తీవ్రమైన నష్టం వాటిల్లింది.గాలి దుమారానికి ధాన్యం చెల్లాచెదురయింది. కురిసిన వర్షం లో తడిసి ధాన్యం ముద్దగా మారింది. కరపత్రం ప్రతినిధి స్వయంగా చూసిన రైతుల బాధను రాయడానికి కూడా పదాలు దొరకడం లేదు.రామారం గ్రామ రైతులు జరిగిన అకస్మాత్తు నష్టానికి నోటి మాట రాక మౌనంగా మారిపోయారు. అకాల వర్షానికి అపార నష్టానికి తట్టుకోలేక పేద రైతులు తల్లడిల్లుతున్నారు.ఆదివారం సాయంత్రం ఆరుబయట ముచ్చట్లాడుకునే సరదా కూడా మాయమైపోయిన రైతుల ముఖాల్లో కొండంత బాధ కన్నీళ్ళ రూపంలో కారిపోయింది.పైనుంచి కురిసిన వర్షం నీళ్లలో కన్నీరు కనిపించకుండా పోయింది.మన రాష్ట్ర ప్రభుత్వము వెంటనే సంబంధిత ప్రభుత్వ అధికారులను పంపి స్థల పరిశీలన చేసి రైతులకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారము అందించి రైతులను ఆదుకోవాలని రామారం ఎంపీటీసీ సభ్యుడు శ్రీ చెరుకు రాజిరెడ్డి మరియు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీమతి వంజరి సరోజినీ హనుమంతు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.దీనంగా దిక్కులు చూస్తున్న సన్న కారు రైతులను ప్రభుత్వము ఆదుకోవాలని రామారం మరియు చుట్టుపక్కల గ్రామ రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# శ్రీలక్ష్మి నర్సింహా స్వామి జాతర మహోత్సవం

- ప్రత్యేక పుజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణా రావు

**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి**

జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని తిమ్మాపూర్ గ్రామంలో అదివారం గంగపుత్ర సంఘం అధ్వర్యంలో శ్రీలక్ష్మి నర్సింహా స్వామి జాతర మహోత్సవం జరిగింది. జాతరమహోత్సవం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పుజా కార్యక్రమలలో పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనతరం గంగపుత్ర సంఘ సభ్యులు కృష్ణారావు ను శాలువా, పులమాలలతో సన్మానించారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేంధర్, ఎఎంసి వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి ,బుస రాజేష్, లోక నరేందర్ రెడ్డి, గంగ నర్సయ్య, రాజేందర్, జితేందర్ ,మల్లేష్ ,మోహన్, అనిల్, నర్సయ్య తో పాటు గంగపుత్ర సంగం పెద్ద మనుషులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.



-కృష్ణారావును సన్మానిస్తున్న గంగపుత్ర సంఘ సభ్యులు

# వృద్ధాశ్రమంలో ఘనంగా జరిగిన నవ్వుల దినోత్సవం

- కామెడీ స్కిట్స్ తో సందడి చేసిన స్మైల్ ప్లీజ్ సభ్యులు

కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి



నేటి దైనందిన జీవితంలో మనిషి ఉద్యోగ, వ్యాపార, వ్యవహార విషయంలో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాడని, అందుమూలంగా వయసుతో నిమిత్తం లేకుండానే బిపి, షుగర్ వంటి వ్యాధులు సంక్రమిస్తున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారని, అలాంటి ఒత్తిడి నివారణకు దివ్యమైన ఔషధం నవ్వేనని పలువురు పేర్కొన్నారు. ఆదివారం ప్రపంచ నవ్వుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ సభ్యులు వీర్లపల్లి గ్రామంలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో 'నవ్వుల నజరానా-హాస్యవల్లరి' నిర్వహించారు. కార్యక్రమానికి అతిథులుగా హాజరైన పలువురు మాట్లాడుతూ నా అనేవారులేక.. ఒంటరితనంతో.. నైరాశ్యంలో ఉన్న వృద్ధులలో ఆనందం నింపడానికి స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ తమ కార్యక్రమానికి ఈ వృద్ధాశ్రమాన్ని వేదికగా చేసుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం క్లబ్ సభ్యులను జరీ కండువాలతో సత్కరించి అభినందించారు. కాగా ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు మేజిక్ రాజా, చంద్రపాల్, హరి ప్రదర్శించిన పలు కామెడీ స్కిట్ లు, మేజిక్ రాజా మాట్లాడే బొమ్మ, హరి ఇంద్రజాల ప్రదర్శన వృద్ధులను విశేషంగా ఆకట్టుకుంది. తమ వయస్సును సైతం మర్చిపోయిన వృద్ధులు నవ్వులు, కేరింతలతో చప్పట్లు కొట్టారు. ఆనందంగా గడిపారు. స్పందించిన ఆశ్రమవాసి సకినాల రాజమౌళి సైతం తన జోక్స్ తో అలరించారు. కార్యక్రమ అనంతరం క్లబ్ సభ్యులు వృద్ధులకు మధ్యాహ్న భోజనం అందించడంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్మైల్ ప్లీజ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మేజిక్ రాజా, చంద్రపాల్, సభ్యులు, పాత్రికేయులు దయానంద్ గాంధీ, పొన్నం విజయ్ కుమార్ గౌడ్, మేజిక్ హరి, మొగరం గట్టయ్య, వై.లెనిన్, ఆశ్రమ నిర్వాహకులు పీటి స్వామి, గంట సత్తయ్య, జాకా సత్యనారాయణ, కోటగిరి శ్రీనివాస రావు, బట్టల వెంకట్ గౌడ్, సీతారాం రెడ్డి, జై హింద్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని మీడియా ప్రతిబింబించాలి



**కరపత్రం ప్రతినిధి-కాకతీయ యూనివర్సిటీ :** సమాజంలో చోటు చేసుకున్న పరిణామాలు, సంఘటనలను, రాజకీయ ముఖ చిత్రాన్ని, ప్రజల మనోగతాన్ని మీడియా ప్రతిబింబించాలి కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం సంచాలకులు ప్రొఫెసర్ బి సురేష్ లాల్ అన్నారు. ఆదివారం కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం 2022-2024 జర్నలిజం ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం దూర విద్య కేంద్రం సమావేశం మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జర్నలిజం విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షత వహించారు. ముందుగా పహల్గం లో ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన వారికి సంతాపం తెలిపి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం డైరెక్టర్ సురేష్ లాల్ మాట్లాడారు. పేదరికం నిరక్షరాస్యత ఆకలి లాంటి రుగ్మతలు లేని సమాజం ఉండాలని జర్నలిస్టులు తపన పడాలని ఆయన ఆకాంక్షించారు. జర్నలిస్టులు మంచి సమాజం కోసం నిరంతరం నిఘా వేసుకొని ఉండాలన్నారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సామాజిక మధ్యమాల విస్తృతి మూలంగా ప్రపంచంలో ఏ సంఘటన జరిగిన కణాల్లో శరవేగంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టులకు సృజనాత్మకత ఉండాలని ఆచార్య బి సురేష్ లాల్ సూచించారు. జర్నలిజంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవడానికి జర్నలిజం విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ తో పాటు కాలంతో పోటీ పడి పనిచేసే తత్వం ఉండాలన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో శాస్త్ర సాంకేతిక రంగంలో వచ్చిన మార్పు మూలంగా గుర్తించిన మేద (ఏఐ) మిషన్ లర్నింగ్ (ఎంఎల్) మీడియా స్వరూపాన్ని మార్చేశాయన్నారు. గౌరవ అతిథిగా హాజరైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రజా సంబంధాల అధికారి, ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... జర్నలిస్టులు సమాజం పట్ల కుటుంబం పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్నారు. జర్నలిస్టులు సత్ప్రవర్తనతో మెలగాలని చెప్పారు. జర్నలిజం కోర్స్ చదివితే సమాజాన్ని చదివినట్టుగా ఉంటుందన్నారు. తెలంగాణలోని వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ జిల్లాల మట్టి వాసన తెలిసిన వ్యక్తిగా ఈ ప్రాంతానికి వచ్చానన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం కు చెందిన డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ... వరంగల్ ఉమ్మడి జిల్లా నుంచి దేశ, రాష్ట్ర నలుమూలల్లో ప్రముఖ జర్నలిస్టులు వివిధ రంగాల్లో పనిచేస్తున్నారన్నారు.

# రెండు బైకులు ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి

**వర్గల్ మే,04, కరపత్రం ప్రతినిధి**
గౌరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మర్కుక్ సరిహద్దులో కావేరి సీడ్స్ కంపెనీ సమీపంలో రెండు బైకులు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి వివరాలు తెలియపరుస్తూ ఫిర్యాదు దారు శ్రీ సిద్ధ కంతప్ప (పిత: చంద్రప్ప), ( 50 ), గ్రామం తాలూకా, బీదర్ (జిల్లా), కర్ణాటక రాష్ట్రం, వారు పేర్కొన్న విషయాలు అమర్ (26) గౌరారం గ్రామంలో నివసిస్తూ, గత 1½ సంవత్సరాలుగా కావేరి సీడ్స్ కంపెనీలో సూపర్వైజర్‌గా పని చేస్తున్నాడు. ఎప్పటిలాగానే, ఆదివారం ఉదయం, ఆయన కుమారుడు సిద్ధు అమర్ మరియు ప్రిన్స్ (పిత: రాంసింగ్,(20) ఇద్దరూ గౌరారం గ్రామం నుండి కావేరి కంపెనీకి ఫ్యాషన్ ప్రో బైక్
(నంబర్: AP10BB 6904)పై వెళ్తున్నారు. ఉదయం సుమారు 08:30 గంటల సమయంలో, వారు కావేరి కంపెనీ సమీపంలోని గౌరారం గ్రామానికి చేరుకోగా,




మార్కుక్ గ్రామం నుండి గౌరారం గ్రామం వైపు వేగంగా మరియు నిర్లక్ష్యంగా నడుపుతున్నTriumph మోటార్ సైకిల్ (నంబర్: TG08N9382) వారిపై ఢీకొట్టింది. అమర్ (రైడర్) మరియు ప్రిన్స్ (పిల్లియన్) ఇద్దరూ రోడ్డుపై పడిపోయి తీవ్రమైన రక్తస్రావం గల గాయాలు కాగా. ఇద్దరూ తీవ్రమైన పరిస్థితిలో ఉన్నందున వెంటనే గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా. చికిత్స పొందుతున్న సమయంలో ఉదయం సుమారు 09:30 గంటలకు సిద్ధు అమర్ మృతి చెందాడు. ప్రిన్స్‌ను మెరుగైన చికిత్స కోసం గాంధీ హాస్పిటల్ తీసుకెళ్లగా చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు మోటార్ సైకిల్ (TG08N9382)ను నడిపిన వారు పూతూరి రాజిత్ వర్మ S/0 రమేష్ రాజు, వృత్తి: విద్యార్థి, నివాసం: సింఫనీ పార్క్ హెూం, బీరంగూడ), అతనితో పాటు ప్రయాణిస్తున్న స్నేహితునికి కూడా ప్రమాదంలో గాయాలయ్యాయి. ఫిర్యాదు దారు మేరకు గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



**గజ్వేల్ మే 04, కరపత్రం ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 1989-1991 ఇంటర్మీడియట్ బ్యాచ్ సుదీర్ఘంగా 35 సంవత్సరాల తర్వాత సోషల్ మీడియా వాట్సప్ గ్రూప్ ద్వారా అందరినీ ఏకం చేసి ఆదివారం పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం గజ్వేల్ ఒక ప్రైవేట్ బాంకిట్ హాల్ లో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాటి విద్యార్థిని విద్యార్థులు ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు ఉదయం నుండి సాయంత్రం వరకు ఉత్సవంగా గడిపారు.ఒకే వేదికపై గురువులతో కలిసి తమ జ్ఞాపకాలను పంచుకున్నారు.మరియు కళాశాలలో బోధించిన గురువులను ఘనంగా శాలువతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గురువులు రాంచందర్ జి, నాగేశ్వరరావు, ఇంటర్మీడియట్ బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగుడైన గుడి పంతులుపై దాడి

**- చర్యలు తీసుకొని జవహర్ నగర్ పోలీసులు**
**-న్యాయం కోసం డిసిపిని ఆశ్రయించిన దివ్యాంగులు**

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**
దివ్యాంగుడైన గుడి పంతులు జితేందర్ శర్మ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ఆధ్వర్యంలో మల్కాజిగిరి డిసిపి పద్మజారెడ్డి, కుషాయిగూడ ఏసిపి మహేష్ లను కలిసి ఫిర్యాదు చేశారు. సానుకూల ంగా స్పందించిన వారు చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితుడికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు వికలాంగుల సమితి సభ్యులు తెలిపారు. అనంతరం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో దివ్యాంగులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సం దర్భంగా మాట్లాడుతూ కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గ ప్రసాద్



మాట్లాడుతూ గత నెల 15న జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాతబస్తీలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో అర్చకుడిగా పనిచేస్తున్న దివ్యాంగుడైన జితేందర్ శర్మ పై కొందరు వ్యక్తులు దాడి చేసి, కుర్చీలో ఉన్న పంతులను కిందపడేసి గాయపరిచారని వివరించారు. ఈ విషయమై పంతులు జితేందర్ శర్మ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అయినా ఇప్పటివరకు దాడి చేసిన వారిపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

**దివ్యాంగుడి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్.**

దివ్యాంగుడి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గ ప్రసాద్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో వందలాది మంది దివ్యంగులతో కలిసి సీఎం క్యాంప్ ఆఫీస్ వద్ద ధర్నా చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమితి గౌరవ అధ్యక్షులు వంగ శ్రీనివాసరెడ్డి, వికలాంగుల నేస్తం ప్రధాన కార్యదర్శి మొరిగాడి నరసింహ గౌడ్, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బత్తిని బిక్షపతి గౌడ్, ఉపాధ్యక్షులు బి. రమేష్, ఎం పి ఆర్ టి ఇండియా జవహర్ నగర్ అధ్యక్షులు శ్రీనివాస్ బాబు, ఉపాధ్యక్షులు ధనరాజ్, కోశాధికారి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై చెట్లకొమ్మలను తొలంగించిన సిపిఐ కార్యదర్శి





**కరపత్రం ప్రతినిధి బెజ్జంకి**
సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ కోహెడ నుంచి సిద్దిపేట కు వెళ్తున్న క్రమంలో కోహెడ శివారు లో బీభత్సమైన ఈదురుగాలులకు రోడ్డుపై చెట్లు పడిపోయి రాకపోకలు నిలిచిపోవడంతో తన వాహనం దిగి తమ నాయకులతో కలిసి రోడ్డుపై ఉన్న చెట్లను తొలంగించి వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా కార్యదర్శి

**- మంద పవన్.సిపిఐ**



**కరపత్రం ప్రతినిధి బెజ్జంకి:**
సిద్దిపేట సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ సిద్దిపేట జిల్లా ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్ సోదరి వివాహం అది ఆదివారం హుస్నాబాద్ లో జరుగగా వివాహానికి హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారితోసిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బోనగిరి రూపేష్ ఏ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రామగల నరేష్ కనుగుల రమణకర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ చేరుకుంటున్న అందమైన భామలు లేత మెరుపు తీగలు

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**
తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సమాయత్తమైంది. మే 10వతేదీ నుంచి 31వతేదీ వరకు హైదరాబాద్ వేదికగా జరగనున్న 72 వ మిస్ వరల్డ్ 2025 పోటీలకు హైదరాబాద్ నగరం ముస్తాబు అయింది. హైదరాబాద్ లో జరగనున్న మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొననున్న వివిధ దేశాల సుందరీమణుల రాక ప్రారం భమైంది.మిస్ కెనడాకు సంప్రదాయ స్వాగతం శనివారం రాత్రి మిస్ కెనడా మిస్ ఎమ్మా డీనా కాథరిన్ మోరిసన్ హైదరాబాద్ నగరంలోని శంషాబాద్ జీఎంఆర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చారు. మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే వివిధ దేశాల సుందరాంగులు ఈ నెల 6 వ తేదీ నుంచి హైదరాబాద్ కు చేరుకుంటారు. శంషా బాద్ విమానాశ్రయానికి చేరుకున్న మిస్ కెనడా కు తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాల




ప్రకారం రాష్ట్ర పర్యాటకశాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. కెనడా దేశ గొప్ప స్వదేశీ వారసత్వాన్ని సూచించే మిస్ కెనడా ఎమ్మా మోరి సన్ కు ప్రపంచ సౌందర్యం, స్థానిక సంప్రదాయాల కలయికను ప్రదర్శించే శాస్త్రీయ నృత్యంతో స్వాగతం పలికారు. హైదరాబాద్ లో మిస్ వరల్డ్ అధికారుల మకాం మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించే వివిధ దేశాల అధికారులు హైదరాబాద్ లో మకాం వేసి మిస్ వరల్డ్ 2025 కోసం ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. హైదరాబాద్‌లో జరగనున్న ప్రతిష్ఠాత్మక మిస్ వరల్డ్ 2025 పోటీల సన్నాహాల్లో భాగంగా లండన్‌లోని మిస్ వరల్డ్ లిమిటెడ్ ఛైర్‌పర్సన్, సీఈఓ జూలియా ఎవెలిన్ మోర్లీ హైదరాబాద్ రెండు రోజుల క్రితమే చేరుకున్నారు. మిస్ వరల్డ్ ఏర్పాట్లపై సమీక్షలు మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించాల్సిన వివిధ ప్రదేశాలు, ఈవెంట్ ప్లానిం గ్, ఈవెంట్ నిర్వహణలో పాల్గొన్న బహుళ విభాగా లు, ఏజెన్సీలతో మోర్లీ సమీక్షిస్తారు.మిస్ వరల్డ్ సంస్థ నుంచి సీనియర్ అధికారి హెన్రిక్ ఫోంటెస్ కూడా వచ్చారు. శంషాబాద్ విమానా శ్రయంలో హైదరాబాద్ మిస్ వరల్డ్ స్థానిక నిర్వాహక బృందం ఆయన కు కూడా హృదయపూర్వక సాంప్రదాయ స్వాగతం పలికింది.

# ప్రభుత్వ కార్యక్రమాలకు నన్ను పిలవడం లేదని అలిగిన ఎమ్మెల్సీ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్గొండప్రతినిధిమే4 కరపత్రం ప్రతినిధి**
నల్గొండ జిల్లా ఇద్దరు మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి పాల్గొనే కార్యక్రమాల్లో తనను పిలవట్లేదని సీఎంకు ఫిర్యాదు చేసిన గుత్తా మండలి చైర్మన్, ఎమ్మెల్సీ అయిన తనకు ప్రోటోకాల్ పాటించకుండా కలెక్టర్ సైతం ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవడం లేదని వాపోతున్న గుత్తా సుఖేందర్ రెడ్డి ఇటీవల నల్గొండ జిల్లాలో ఎమ్మెల్సీ కోటాలో 4 కోట్ల రూపాయల పనులను గుత్తా ప్రతిపాదించగా ఇంఛార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆమోదించారు. నల్గొండ కలెక్టర్ ఆర్డర్ కాపీ ఇవ్వగా పనులు సైతం ప్రారంభం అయ్యాయి. సడన్‌గా ఏమైందో తెలియదు కానీ గుత్తాకు సమాచారం ఇవ్వకుండా వర్క్ ఆర్డర్లు రద్దు చేశారు దీంతో మనస్తాపం చెందిన గుత్తా.. అసెంబ్లీ కార్యదర్శి ద్వారా కలెక్టర్‌కు సభా హక్కుల నోటీస్ ఇవ్వగా కోమటిరెడ్డి జోక్యంతో ఇలా జరిగిందని వివరణ ఇచ్చినట్లు సమాచారం



# అక్రమ నిర్మాణాలకు సీలు వేయండి

**- జీహెచ్ఎంసీకి హైకోర్టు ఆదేశం**
**- రంగంలోకి టౌన్లానింగ్ అధికారులు**

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**
ఆర్ అక్రమ నిర్మాణాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్న జీహెచ్ఎంసీపై హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు చేపట్టారని తెలిసినా మొక్కుబడిగా నోటీసులు జారీ చేస్తూ ఉదాసీనంగా ఉండటంపై మండిపడింది. అక్రమ నిర్మాణం అని తేలిన వెంటనే షోకాజ్ నోటీసు జారీతో పాటు సదరు నిర్మాణానికి సీలు వేయాలని ఆదే శాలు జారీ చేసింది. హైదరాబాద్ షేక్పేట ఓయూ కాలనీలో ఒక వ్యక్తి జీ ప్లస్ 2 అనుమతులు తీసుకుని 5 అంతస్తులు, ఆపైన పెంట్ హౌస్ నిర్మిస్తున్నారనే



ఫిర్యాదుపై చర్యలు తీసుకోకపోవ డాన్ని సవాలు చేస్తూ జి.రమేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ బి. విజయ్ సేన్ రెడ్డి విచారణ చేపట్టగా జీహెచ్ఎంసీ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ అక్రమ నిర్మాణం నిలిపివేతకు నోటీసులు జారీచేశామని తెలిపారు. రికార్డు లను పరిశీలించిన న్యాయమూర్తి, నోటీసు జారీ చేసిన వెంటనే జీహెచ్ఎంసీ చట్టంలోని సెక్షన్ 461ఎ కింద ఎందుకు సీజ్ చేయడం లేదో అర్థం కావడం లేదని, నోటీసు జారీ చేసిన తరు వాత సైతం నిర్మాణ పనులు యథాతథంగా జరుగుతున్నాయ న్నారు. ఇందులో యజమానులు/ బిల్డర్లు, స్థానిక రాజకీయ నాయ కులు, అధికారుల ప్రమేయం తోసి పుచ్చలేమన్నారు. అనధికారిక నిర్మాణాలను అడ్డుకోవడానికి షోకాజ్ నోటీసులు జారీ, తరు వాత కూల్చివేతకు ఉత్తర్వులు జారీ చేయడం, ఈ మధ్య కాలంలో నిర్మాణాలు కొనసాగించ దానికి అనుమతించడం వంటి వన్నీ అసంబద్ధంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు.

# హైదరాబాద్ మెట్రో రైలు ఛార్జీలు పెంపు ..?

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**
హైదరాబాద్ మెట్రో రైలు ఛార్జీలు మే రెండోవారం నుంచి అమల్లోకి వచ్చే అవకాశం వీటి ద్వారా వార్షికంగా అదనంగా రూ.150 కోట్ల వరకు రాబట్టుకునేలా సంస్థ కసరత్తు ప్రస్తుతం మెట్రోలో కనిష్ఠం రూ.10, గరిష్ఠం రూ.60 ఉండగా.. గరిష్ఠం రూ.75 వరకు పెరిగే అవకాశం ఉంది



# ఉప్పల్ బాగాయత్ లో “వేవ్ హెయిర్ అండ్ స్టైల్ సెలూన్” ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి ,దంపతులు..

ఉప్పల్ బాగాయత్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వేవ్ హెయిర్ అండ్ స్టైల్ సెలూన్ ను ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి “.దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వేవ్ సలూన్ ఫ్రాంఛైజీ ఓనర్స్ నిఖిల్ రెడ్డి విప్లవ్ రెడ్డి లు సెలూన్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు
ఈ కార్యక్రమంలో పాండు రంగ రెడ్డి,అచ్చిన శ్రీనివాస్,పాక పవన్,తుమ్మల దేవి రెడ్డి,గజ్జల్ల వెంకట్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,ప్రశాంత్ మోహన్ ,యాదవ్ రెడ్డీ,వేణుగోపాల్ రెడ్డి,విజయ్,శ్యామ్,తిరుపతి పాల్గొన్నారు




# కాంగ్రెస్ ఎమ్మెల్యేపై తిరగబడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మే4 కరపత్రం ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి, పటాన్‌చెరు కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం పటాన్‌చెరులో కాంగ్రెస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పెత్తనం చెలాయిస్తూ, ఇందిరమ్మ కమిటీల్లో తమను పక్కకు తోసేసారని కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేదన ఈ విషయంలో పరిగి కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి, పటాన్‌చెరు కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం అసలైన కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

